www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -148 బుధవారం 27 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

### పిటిషన్ ను కొట్టివేసిన కోర్టు




అమరావతిప్రజావినికిడి

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ వాన్ పిక్ కు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆ కంపెనీ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టివేసింది. ఈ మేరకు జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో వాన్ పిక్ ప్రాజెక్టు పేరు కూడా ఉంది. దీనిపై వాన్ పిక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. మిగతాది 2లో...

# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**మరో 40 ఏండ్లపాటు ఎన్డీఏనే అధికారంలో ఉంటుందని అమిత్‌షా ఎలా తెలుసు**

**ఓటు వేసే హక్కును కోల్పోతే, రాజ్యాంగాన్ని రక్షించుకోలేం : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**



పాట్నా: **ఆగస్టు26ప్రజావినికిడి**

గతంలో జరిగిన ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వాటి తేదీని ఎన్నికల కమిషన్ (ఈసీఐ)కు బదులు బీజేపీనే నిర్ణయిస్తుందని ఆరోపించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓట్ల చోరీకి జరుగుతున్న యత్నాలపై ప్రధాని మోడీ, మిగతాది 2లో...

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..

## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల




ఈ నెల 28న పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితా విడుదల

29న జిల్లా స్థాయి, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం

సెప్టెంబర్ 2న తుది జాబితా విడుదల 2లో.

## పాఠకులకు శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు

### సెలవు

వినాయక చవితి సందర్భంగా

నేడు పత్రిక కార్యాలయానికి సెలవు

గురువారం సంచిక వెలువడదు

పునర్దర్శనం శుక్రవారం



## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు 14 రోజుల రిమాండ్

అవినీతి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఐపీఎస్ సంజయ్ లొంగుబాటు

సెప్టెంబర్ 8 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు

విజయవాడ జైలుకు తరలించిన పోలీసులు



2లో.

## అమల్లోకి టారిఫ్‌లు

- భారత పరిశ్రమలకు గడ్డుకాలమే
- యూఎస్‌తో చర్చల్లో మోడీ విఫలం
- తీవ్ర ఆందోళనలో ఎగుమతిదారులు




2లో.

## రైతులు,ప్రజలకు రుణాల విషయంలో

# తీరు మార్చుకోవాలి

### మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి




**ప్రజలను నియంత్రించేలా బ్యాక్ పాలసీలు ఉండరాదు**

**స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీట్‌లో సిఎం చంద్రబాబు**

అమరావతి, **ఆగస్టు26ప్రజావినికిడి** రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. మిగతాది 2లో...

## క్లీన్ ఎనర్జీలో భారత్

# సరికొత్త శకం..

- ఇక మనమే గ్లోబల్ హబ్: ప్రధాని మోదీ
- అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల ఉత్పత్తికి శ్రీకారం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ, ఎగుమతుల రంగంలో భారత్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఇకపై 'మేడ్ ఇన్ ఇండియా' ఈవీలు ప్రపంచవ్యాప్తంగా 100 దేశాల రోడ్లపై పరుగులు పెట్టనున్నాయి. అహ్మదాబాద్‌లోని హన్సల్‌పూర్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఎగుమతులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే వేదికపై హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్‌ల స్థానిక ఉత్పత్తిని కూడా ఆయన ప్రారంభించడం విశేషం. 2లో...



## మహా గణపతి.. నమో నమః

నేడు వినాయక చవితి

వాడవాడలా కొలువుదీరేందుకు

సిద్ధమైన గణనాథులు ఏర్పాట్లలో బిజీ బిజీ

6లో.



## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే నమ్మకం పోతుంది

న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తోందని : సుప్రీంకోర్టువ్యాఖ్య

మూడు నెలల్లో తీర్పు ఇవ్వకపోతే సీజే దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశం

అప్పటికీ ఆలస్యమైతే కేసును మరో బెంచ్‌కు బదిలీ చేయాలని సూచన



2లో.

## ఫైర్ సేఫ్టీ స్కామ్: ఐపీఎస్ సంజయ్‌కు
# 14 రోజుల రిమాండ్

అమరావతి, **ఆఆగస్టు26ప్రజావినికిడి**
ఫైర్ సేఫ్టీ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ విజయవాడలోని ఏసీబీ కోర్టులో ఈరోజు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆయన కోర్టు ముందు హాజరుకాగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. సెప్టెంబర్ 8 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశాల అనంతరం ఏసీబీ అధికారులు సంజయ్‌ను విజయవాడ జైలుకు తరలించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంజయ్ సీఐడీ చీఫ్‌గా పనిచేసినప్పుడు ఈ అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించే కార్యక్రమాల కోసం ఫైర్ సేఫ్టీ పరికరాలు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో, ప్రైవేటు సంస్థలతో కుమ్మక్కై రూ.1.19 కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారని ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సంజయ్ తొలుత ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.ఈ ఏడాది జనవరి 30న హైకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అయితే, హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయగా, సర్వోన్నత న్యాయస్థానం వాటిని కొట్టివేసింది. మూడు వారాల్లోగా కోర్టులో లొంగిపోవాలని, ఆ తర్వాతే సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఐపీఎస్ సంజయ్ ఇవాళ ఏసీబీ కోర్టులో లొంగిపోయారు.

## వాన్ పిక్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ..

**(మొదటి పేజి తరువాయి)**
సీబీఐ ఛార్జ్ షీట్ నుంచి తమ ప్రాజెక్టు పేరును తొలగించాలని పిటిషన్ దాఖలు చేసింది. 2022 జులైలో ఈ పిటిషన్ ను హైకోర్టు అనుమతిస్తూ సీబీఐకి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. వాన్ పిక్ పిటిషన్ ను మరోసారి పరిశీలించాలంటూ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ సూచనల మేరకు తాజాగా మంగళవారం సదరు పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. వాన్ పిక్ అభ్యర్థనను తోసిపుచ్చుతూ పిటిషన్ ను కొట్టివేసింది.

## తీర్పుల వెల్లడిలో జాప్యం చేస్తే
# నమ్మకం పోతుంది

దేశంలోని పలు హైకోర్టులు తీర్పులు వెలువరించడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. విచారణ ముగిసి, తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత నెలలు, సంవత్సరాల తరబడి వెలువరించకపోవడం న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది.జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై ఏదైనా కేసులో తీర్పును రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా వెలువరించాలని స్పష్టం చేసింది. ఒకవేళ ఆ గడువులోగా తీర్పు రాకపోతే, సంబంధిత హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించింది. అప్పుడు చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని, సంబంధిత బెంచ్‌ను రెండు వారాల్లోగా తీర్పు ఇవ్వాలని కోరాలని సూచించింది. ఆ గడువులోగా కూడా తీర్పు రాకపోతే, ఆ కేసును విచారణ కోసం మరో బెంచ్‌కు బదిలీ చేయాలని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.అలహాబాద్ హైకోర్టులో 2008 నాటి ఒక క్రిమినల్ అప్పీల్‌కు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో విచారణ ముగిసి ఏడాది కావస్తున్నా తీర్పు వెలువడకపోవడం “తీవ్ర దిగ్భ్రాంతికరం, ఆశ్చర్యకరం” అని ధర్మాసనం పేర్కొంది. చాలా హైకోర్టులలో తీర్పుల జాప్యంపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలకు సరైన యంత్రాంగం లేకపోవడం కూడా సమస్యను తీవ్రతరం చేస్తోందని అభిప్రాయపడింది.ప్రతి నెలా రిజర్వ్‌లో ఉండి, తీర్పు వెలువడని కేసుల జాబితాను రిజిస్ట్రార్ జనరల్స్ తప్పనిసరిగా చీఫ్ జస్టిస్‌కు అందించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. తమ తీర్పు ప్రతిని దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు పంపి, ఈ ఆదేశాలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు..
## ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ విడుదల

**ఆగస్టు26ప్రజావినికిడి**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఓటరు జాబితా సవరణ షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) విడుదల చేసింది. సెప్టెంబర్ 30వ తేదీలోగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది.పంచాయతీలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. ఈ నెల 29న జిల్లా స్థాయిలో, 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించనుంది. ఓటరు జాబితాపై ఈ నెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, సెప్టెంబర్ 2న తుది జాబితాను విడుదల చేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# అమల్లోకి టారిఫ్‌లు

న్యూఢిల్లీ : భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటికే 25 శాతం సుంకాలు అమల్లో ఉండగా.. ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం అదనపు సుంకాలను మోపింది. రష్యా చమురు కొనుగోళ్లను సాకుగా చూపి అదనంగా 25 శాతం టారిఫ్‌లు విధిస్తూ.. ఆగస్టు 6న ఈ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 14329పై ట్రంప్ సంతకం చేశారు. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై కొత్త సుంకాలు ఆగస్టు 27 తెల్లవారుజాము 12.01 గంటల నుంచే అమల్లోకి వస్తాయని యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (సీబీపీ) ద్వారా హోమ్‌లాండ్ ఆఫ్ సెక్యూరిటీ విడుదల చేసిన నోటీసుల్లో వెల్లడించింది. అమెరికా చర్యలు, అధిక సుంకాలను ఎదుర్కోవడంలో మోడీ సర్కార్ తీవ్ర విఫలమైనట్లు స్పష్టమవుతోంది. ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలే భారీగా ఉండగా.. మరో 25 శాతం పెంచడంతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. అధిక సుంకాలతో టెక్స్‌టైల్స్, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, తోలు వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయి. అధిక సుంకాల నుంచి ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, పెట్రోలియం వంటి రంగాలు మినహాయించబడ్డాయి. అధిక టారిఫ్‌ల వల్ల జీడీపీపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇది ఉద్యోగాల కల్పనను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని.. ముఖ్యంగా ఎగుమతి హబ్‌లలోఉద్యోగ రేట్ తీవ్రంగా తగ్గనుందని విశ్లేషిస్తున్నారు. టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, సీఫుడ్ వంటి రంగాల్లో భారత ఎగుమతులు 20-30 శాతం తగ్గొచ్చని నిపుణులు, ఏజెన్సీలు అంచనా వేశాయి. ఈ పరిణామాలు కార్పొరేట్ ఆదాయాలు, బ్యాంకులు, ఐటి కంపెనీలపై ఒత్తిడి పెంచనున్నాయి. ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో విత్త లోటు పెరగనుంది.
భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)లకు శరఘాతంగా మారనున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఈఓ) ఇటీవల పేర్కొంది. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఎంఎస్ఎంఈలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారిఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదని ఆ వర్గాల్లో కలవరం నెలకొంది. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు. యూఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఈలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.

# క్లీన్ ఎనర్జీలో భారత్ సరికొత్త శకం..




ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, క్లీన్ ఎనర్జీ, క్లీన్ మొబిలిటీ రంగాల్లో భారత్ ప్రపంచ హబ్‌గా అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. “గతంలో ఈవీలకు అత్యంత కీలకమైన బ్యాటరీలను మనం పూర్తిగా దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. మూడు ప్రముఖ జపాన్ కంపెనీలు కలిసి భారత్‌లోనే బ్యాటరీ సెల్స్, ఎలక్ట్రోడ్‌లను తయారు చేస్తున్నాయి. ఇది మన దేశ హైబ్రిడ్ వాహనాల మార్కెట్‌కు కొత్త ఊపునిస్తుంది” అని ఆయన వివరించారు.భారత్-జపాన్ మధ్య బంధం కేవలం వ్యాపారానికే పరిమితం కాదని, చారిత్రక, సాంస్కృతిక మూలాలున్నాయని ప్రధాని గుర్తుచేశారు. “సుజుకి వంటి జపాన్ కంపెనీలు ఇక్కడ కార్లను తయారు చేసి, తిరిగి జపాన్‌కే ఎగుమతి చేస్తున్నాయి. ఇదే మన రెండు దేశాల సంబంధాల బలానికి నిదర్శనం. మారుతి సుజుకితో మొదలైన ఈ ప్రయాణం ఇప్పుడు బుల్లెట్ ట్రైన్ వేగంతో దూసుకెళుతోంది” అని మోదీ వ్యాఖ్యానించారు.గత దశాబ్దంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక సంస్కరణలు, ‘మేక్ ఇన్ ఇండియా’ వంటి కార్యక్రమాల ఫలాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. “వ్యాపార అనుకూల వాతావరణం, లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుతో పెట్టుబడులకు అనువైన మార్గాలను సృష్టించాం. ఫలితంగా పదేళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ 500 శాతం పెరిగింది” అని అన్నారు.భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, “మేం ఇక్కడితో ఆగిపోం. ఇకపై సెమీకండక్టర్ల తయారీపై దృష్టి పెడతాం. త్వరలో ఆరు ప్లాంట్లు సిద్ధం కాబోతున్నాయి. అదేవిధంగా కీలక ఖనిజాల కోసం ‘నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్’ను ప్రారంభించాం” అని ప్రధాని వెల్లడించారు. అభివృద్ధి అనుకూల విధానాల రూపకల్పనలో రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడాలని, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## మారుతున్న కాలానుగుణంగా
# బ్యాంకర్లు మారాలి






**(మొదటి పేజీ తరువాయి)** జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తేదీని బీజేపీయే నిర్ణయిస్తుంది

**(మొదటి పేజి తరువాయి)**
కేంద్ర మంత్రి అమిత్ షా ఎందుకు ఒక్కమాట కూడా మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ‘ఓటరు అధికార యాత్ర’లో భాగంగా బీహార్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం మరో 40 ఏండ్లపాటు అధికారంలో ఉంటుందని అమిత్‌షా అన్నారని.. ఆ విషయం ఆయనకు ఎలా తెలుసని రాహుల్ ప్రశ్నించారు. ఈ విధంగా ఓట్ల చోరీకి పాల్పడితే ఎన్నేళ్లైనా అధికారంలో ఉండొచ్చని ఎద్దేవా చేశారు. కొన్నేండ్ల క్రితం గుజరాత్ ఎన్నికల్లో మొదలైన ఈ ఓట్ల చోరీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వరకు వచ్చిందని అన్నారు. ప్రతి రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కచ్చితంగా ఎన్నికల తేదీలను మారుస్తారని ఆరోపించారు. వీటిని ఎవరూ ప్రశ్నించకుండా, ఎన్ని అక్రమాలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్‌పై కేసు నమోదు చేయకుండా చట్టం తీసుకొచ్చారని అన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, మణిపూర్ వంటి రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ కొత్త ఓటర్లు వచ్చారో అక్కడ బీజేపీ విజయం సాధించిందని అన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై ఎప్పటికైనా కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించారు. బీహార్ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ఇండియా కూటమి ఎంత




దూరమైనా వెళ్తుందన్నారు. ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించలేదు..అది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. ఇప్పుడు మనం ఓటు హక్కును కోల్పోతే..రాజ్యాంగాన్ని ఎన్నటికీ రక్షించుకోలేమని తెలిపారు. ” నేను అబద్ధం చెప్పడం లేదు. నా వద్ద నిజాలు ఉన్నప్పుడు మాత్రమే మాట్లాడుతాను. ఈ ఓట్‌చోరీపై ఒక్క బీజేపీ నాయకుడు కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. దొంగ ఎప్పుడూ నిశబ్దంగానే ఉంటాడు ఎందుకంటే దొంగతనం చేశానని అతడికి తెలుసు. రాజ్యాంగం లేకపోతే కనీసం రైతులు కూడా ఏం చేయలేరు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ త్రివర్ణ పతాకం ముందు సెల్యూట్ చేసేది కాదు. ఇప్పుడు చేస్తోంది కానీ, లోపల మాత్రం చాలా ఇబ్బందిగా ఫీల్ అవుతోంది” అని రాహుల్ అన్నారు.
రాహుల్ పోరాటానికి బాసటగా సీఎం రేవంత్‌రెడ్డి..ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. బీహార్‌లో మంగళవారం జరిగిన ‘ఓటర్ అధికార్ యాత్ర’లో రేవంత్ రెడ్డి , ఆయన మంత్రివర్గ సహచరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), పొన్నం ప్రభాకర్ తదితరులు బీహార్‌లోని సుపాల్‌లో యాత్రలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులు వాహనంపై ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ప్రయాణమార్గంలో ప్రజలకు స్వాగతం పలుకుతూ చేతులు ఊపారు.

# సూర్యాపేట ఇంచార్జి ఏఎస్ సిడిఓ గా శ్రీమతి కె.లత బాధ్యతలు స్వీకరణ...



**ప్రజావినికిడి,(సూర్యాపేట):** ఆగస్టు 26, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ సూర్యాపేట జిల్లా కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీమతి కె.లత ను సూర్యపేట ఇంచార్జి ఏఎస్సిడిఓ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయిన విషయం తెలిసిందే.ఈ మేరకు సూర్యాపేట ఏఎస్ సిడిఓ కార్యాలయంలో సిబ్బంది అలాగే సూర్యాపేట హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ల సమక్షంలో పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట వసతిగృహ సంక్షేమ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ కుటుంబాన్ని పరామర్శించిన

### ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు,మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొత్తూరు మండలం ఇనుములనర్వ గ్రామంలో పెంటనోళ్ళ నరసింహ మాదిగ తండ్రి కీర్తిశేషులు పెంటనోళ్ల బాలకిష్టయ్య మాదిగ నిన్న అనారోగ్య కారణాల రీత్యా మరణించగా,మంగళవారం రోజు వారి స్వగ్రామానికి చేరుకొని బాలకిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించడం జరిగింది.బాలకృష్ణయ్య మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చి పరామర్శించడం జరిగింది.నిబద్ధత కలిగిన ఉద్యమకారుణ్ణి జాతికి అందించిన బాలకృష్ణయ్య మాదిగ చిరస్మరణీయులని, వారు అనారోగ్య కారణాల రీత్యా అకాల మరణం పొందడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ వారు లేని లోటును ఎవరు పూర్చలేనిదని అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందకృష్ణ వెంట రంగారెడ్డి జిల్లా ఇంచార్జిలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ,ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## విద్యుత్ ప్రమాదం సంభవించకుండా చర్యలు

### షాద్ నగర్ ఏడి విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ

### ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను పరిశీలించిన పట్టణ ఏఈ వినోద్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని దేవి గ్రాండ్ లైన్ లో మూలమలుపు పై ఉన్న ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్ వైర్ల బారిన ఎవరు పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ,పట్టణ ఏఈ వినోద్ లు మంగళవారం మీడియాలో వచ్చిన కథనాన్ని పరిశీలించిన అనంతరం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కొంచెం తక్కువ ఎత్తుకు ఉన్నందున దీనిని పెంచుతామని ప్రమాదాలు జరగకుండా సంబంధిత చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు పాటిస్తున్నారని ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పట్టణంలోని పరిగి రోడ్డు,విస్తరణ, ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు రూ.5.50 కోట్లు మంజూరు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని పరిగి రోడ్డును అభివృద్ధి చేసేందుకు రూ.5.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు.మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పట్టణ కూడలి నుంచి కిషన్ నగర్ రోడ్డు వరకు ఉన్న రహదారి బాగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వాహనాల రద్దీ పెరిగి ఇరకాటంగా మారిందని, అదేవిధంగా లీకేజీలతో,భారీ వాహనాలతో గుంతలు పడి అత్యంత అధ్వానంగా తయారైందని అన్నారు.దీని పునరుద్ధరణ నిమిత్తం రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ నిధులను మంజూరు చేసినట్లు వివరించారు.త్వరలోనే రహదారి పనులను ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు.

అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణకు కూడా వ్యాపారులతో మాట్లాడుతున్నామని వెల్లడించారు.పరిగి రోడ్డును పునరుద్ధరించడంతోపాటు మధ్యలో అడుగడుగున ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలి.

### ప్రీస్కూల్లో అంగన్వాడీలకే అప్పగించాలి- అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్టు మహాసభలో నాయకులు డిమాండ్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సిఐటియు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ షాద్ నగర్ ప్రాజెక్ట్ మహాసభ పెన్షనర్ భవన్ లో నిర్వహించడం జరిగింది సిఐటియు సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,ఎన్,రాజు,అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యలపై ఎన్నికల ముందు వారి సమస్యలపై సమ్మెబాట పట్టి వారి సమస్యలు పరిష్కరించాలని ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు వేతనం.26000 పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది.ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి నూతన భవనాలు లాప్టాప్స్ పని భారం అనేక సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం ఇవ్వడం జరిగింది వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికీ రెండు సంవత్సరాల కాలం గడుస్తోంది ఇకనైనా వెంటనే అంగన్వాడీ టీచర్స్ ఆయన సమస్యలు పరిష్కరించకపోతే మనమందరం మన హక్కుల కోసం ఆందోళన పోరాటాలకి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు.

### అంగన్వాడి షాద్ నగర్ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షురాలు జయమ్మ,కార్యదర్శి ఊర్మిళ,కోశాధికారి శ్రీదేవి,ఉపాధ్యక్షురాలు అరుణ.జయమ్మ సహాయ కార్యదర్శి సంతోష,జయమ్మ

కమిటీ సభ్యులు,20మంది మొత్తం కమిటీ 27మందితో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,బి.సాయిబాబా,బి.శ్రీనివాస్ వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్ హాజరయ్యారు.

# రైతుగా మారి పొలంలోకి

## అడుగుపెట్టిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి..

**చౌడూరు గ్రామంలో వరి పైరులో స్వయంగా యూరియా చల్లిన ఎమ్మెల్యే జనంపల్లి**
**రైతు సమస్యలపై ప్రత్యక్షంగా ఆరా తీసిన స్థానిక ఎమ్మెల్యే..**



**ప్రజావినికిడి,(జడ్చర్ల):** రైతుగా మారిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మంగళవారం రోజు నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా చౌడూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని రైతు పంట పొలానికి స్వయంగా వెళ్లి,యూరియా ఎరువును తానే స్వయంగా చల్లడం ద్వారా రైతులతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితి,ఎరువుల లభ్యత,మార్కెట్ సౌకర్యాలు,భూగర్భ జలాల సమస్యలపై ఆరా తీశారు.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓర్పుగా విని,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దశల వారీగా చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.



# వేదింపులకు గురి చేస్తే కఠిన చర్యలు...

### రాచకొండ సిపి జి.సుధీర్ బాబు, ఐపిఎస్.

### పదిహేను రోజుల్లో 152మంది పోకిరీలను పట్టుకున్న రాచకొండ షీ టీమ్స్..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని,మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ జి.సుధీర్ బాబు,ఐపిఎస్. తెలిపారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు,మెట్రో స్టేషన్లు,స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ,షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, బాలికలను,మహిళలను వెంబడించే,వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.. వారిని,వారితల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని అన్నారు.

రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్,షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు మంగళవారం రోజు రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 152 (మేజర్స్-73 ,మైనర్స్-79) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు.వారికి ఎల్బి నగర్ సిపి క్యాంప్ ఆఫీస్ (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు)లో,కౌన్సిలర్స్ తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.గత నెల తేదీ 1నుండి15 తేదీ వరకు 205 పిర్యాదులు అందినాయని,

అందిన ఫిర్యాదులలో

ఫోన్ల ద్వారా వేదించినవి -33, సోషల్ మీడియా యాప్స్ ద్వారా వేదించినవి-78, నేరుగా వేదించినవి 94.

వాటిలో క్రిమినల్ కేసులు-3,పెట్టి కేసులు-51,అలాగే 100 మందికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి శ్రీమతి టి.ఉషారాణి తెలిపారు.

### ముఖ్యమైన కేసులు కొన్ని..

**మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేదిస్తున్న వ్యక్తి అరెస్టు..**

షీ టీమ్ కి అందిన పిర్యాదు మేరకు, మైనర్ బాలిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది.వారి ఇంటికి దగ్గరలో నివాసమండే వ్యక్తి ఇంట్లో ఎవరూ లేనప్పుడు మైనర్ బాలిక దగ్గరికి వచ్చి శారీరక



వేధింపులకు గురిచేసేవాడు అంతే కాకుండా మైనర్ బాలిక ఫోన్ నెంబర్ తీసుకొని అసభ్యమైన మెసేజెస్,మర్ఫింగ్ ఫోటోస్ పంపుతూ , ప్రేమించమని లేదంటే అందరికీ పంపుతానంటూ వేదిస్తూన్నాడు.ఇట్టి విషయంపై మైనర్ బాలిక తల్లిదండ్రులతో షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

**వేదింపులకు గురిచేస్తున్న వ్యక్తి అరెస్టు..**

అందిన పిర్యాదు మేరకు ఒక మహిళ కు ఆమెతోపాటు పని చేసే వ్యక్తితో గత కొంత కాలంగా పరిచయం ఉంది. ఆమెతో తరచుగా మాట్లాడుతూ, నిందితుడు ఆమెను పెళ్లి చేసుకుంటానని వేదిస్తూన్నాడు.అట్టి మహిళా తనకు పెళ్లి అయి పిల్లలు ఉన్నారు అని ఎంత చెప్పిన వినకుండా అలాగే వెంటపడేవాడు.దీంతో విసిగిపోయిన మహిళా షి టీమ్ ని సంప్రదించగ నిందితున్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి,నిందితుణ్ణి అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగినది.

**యువతిని వేదిస్తున్న వ్యక్తి అరెస్టు..**

అందిన పిర్యాదు మేరకు ఒక ఒక యువతి ఇంజనీరింగ్ కాలేజీ లో చదువుతుంది.ఆమె ఉండే ప్రాంతంలో నివసించే నిందితుడి తో పరిచయం ఏర్పడినది.తరచుగా ఆమెతో మాట్లాడుతుండేవాడు. అతనిని ప్రేమించాలని, లేదంటే ఫోటోలు మర్ఫింగ్ చేసి అందరకి పంపుతాను అని బెదిరించేవాడు.అంతే కాకుండా ఆమె చదివే కాలేజీ కి వెళ్ళి,ఆమె ఫోన్ మాట్లాడకపోతే కాలేజీ దగ్గరికి వచ్చి గొడవ చేస్తానని బెదిరించాడు.దీంతో బాదితురాలు ఇట్టి విషయంపై షీ టీం వారిని సంప్రదించగా పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

**బస్ స్టాండ్ లో న్యూసెన్స్ పోకిరీలు అరెస్టు..**

యాదగిరి గుట్ట ఓల్డ్ బస్టాండ్ లో న్యూసెన్స్ చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్ యాదాద్రి అక్కడికి చేరుకొని న్యూసెన్స్ చేస్తున్నా యువకులను అదుపులోకి తీసుకొని వారి పై యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు:**

ఈ నెల తేదీ 1 నుండి 15 తేదీ వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,దాదాపు 12320 మందికి మహిళా చట్టాలు, వారి యొక్క హక్కులు,నేరాలు మరియు జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది.

మెట్రో-రైల్ డెకాయ్ఆపరేషన్స్.. రాచకొండ షీ టీమ్స్ మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి,మహిళా కంపార్మెంట్లోకి వెళ్ళి ప్రయాణిస్తున్న (7) మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అదికారుల ద్వారా ఫైన్ వేయించడం జరిగింది.మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీంస్ ని,రాచకొండ వాట్సప్ యాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ఆ ప్రాంత షీ టీమ్ అధికారుల నంబర్లు భువనగిరి ఏరియా-8712662598, చౌటుప్పల్ ఏరియా -8712662599, ఇబ్రహీంపట్నం ఏరియా -8712662600, కుషాయిగూడ ఏరియా 8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మహేశ్వరం ఏరియా -8712665299, మల్కాజ్గిరి ఏరియా -8712662603, వనస్థలిపురం ఏరియా -8712662604, యాదాద్రి ఏరియా -8712665300 లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. విమెన్ సేఫ్టీ వింగ్ డి.సి.పి శ్రీమతి టి. ఉషా రాణి,ఇన్స్పెక్టర్స్ ఎం.ముని,జి. అంజయ్య,అడ్మిన్ ఎస్ఐ రాజు షీ టీమ్స్ సిబ్బంది,కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతం

### విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారత్ సరికొత్త ప్రగతి


### 100 దేశాలకు విద్యుత్ వాహనాలు ఎగుమతి చేయడానికి భారత్ సన్నద్ధం,గర్వంగా ఉందన్న హరి భూషణ్ పటేల్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు ఆర్థిక అభివృద్ధికి అలాగే గ్లోబల్ రీడర్‌షిప్‌కు పునాది వేస్తుందని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మరింత ప్రగతి సాధించే దిశగా ముందుకు వెళుతుందని,విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో భారతదేశం మరింత ప్రగతి సాధించబోతుందని పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ వెల్లడించారు.ఈ సందర్భంగా భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల ఎగుమతుల విప్లవంతో సరికొత్త ప్రగతిని సృష్టిస్తోంది.ప్రస్తుత మోడీ ప్రభుత్వ పాలనలో,భారత్ విద్యుత్ వాహనాలను 100 దేశాలకు ఎగుమతి చేయడానికి సన్నద్ధమవుతూ,దేశీయ ఉత్పత్తిని గ్లోబల్ మార్కెట్లో స్థిరంగా నిలబెట్టడానికి గొప్పదైన ప్రయత్నాలు జరుపుతోంది.ఈ కీలక నిర్ణయం,పర్యావరణ హిత వాహనాల గ్లోబల్ డిమాండ్‌ను దృఢంగా పట్టుకుని భారత నిర్ణయకర్తలు తీర్మానించడమే కాక, భారతీయ తయారీదారులు అలాగే పరిశ్రమల ప్రగతిని బలపరుస్తుంది. విద్యుత్ వాహనాల రంగంలో భారత దేశం తీసుకున్న



ఆవిష్కరణలు,నూతన సాంకేతికతలు, సరసమైన ధరలు,అదేవిధంగా గ్లోబల్ ప్రమాణాల నిబద్ధత ఈ విజయానికి ముఖ్య కారణాలు.ఈ చర్య ద్వారా దేశీయ వాహన పరిశ్రమకు భారీ పురోగతి కలుగుతుంది,దేశంలో శుభ్రమైన,పర్యావరణ హిత వాహనాల అభివృద్ధి ప్రోత్సాహం పొందుతుంది.తద్వారా,ఉద్యోగ అవకాశాలు పెరిగి భారతదేశ ఆర్థికాభివృద్ధికి సహకరించే అవకాశాలు మరింత విస్తరించనున్నాయి.భారత దేశ ప్రజలకు తెలియజేయడం కోసం పరిభూషణ్ పటేల్ ఈ విజయం గురించి గర్వంగా,సంతోషంగా మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సాధిస్తున్న ప్రగతి మరింత వేగవంతమవుతుందని,విద్యుత్ వాహనాల మార్పిడిలో భారత్ సూపర్ పవర్‌గా తలదాచుకుంటుందని తెలియజేశారు.భారత ప్రభుత్వం విద్యుత్ వాహనాల విప్లవంలో దేశాన్ని శ్రేణి దేశాల జాబితాలోకి చేర్చడానికి అన్ని వనరులనూ సమర్థంగా వినియోగిస్తోంది.ఈ ప్రగతి భారత దేశంలో పర్యావరణ పరిరక్షణకు,ఆర్థిక అభివృద్ధికి,అలాగే గ్లోబల్ రీడర్‌షిప్‌కు పునాది వేస్తుంది.భారత దేశ ప్రజలందరికీ ఈ సంతోషకరమైన సమాచారం తెలియజేయడం, భారతీయ తయారీ శక్తిని దేశీయంగా గర్వించుకోవడం కోసం ఈ ప్రకటన జారీ చేస్తున్నట్లు వెల్లడించారు.

## గ్రామ ప్రజలకు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్



**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** వినాయక చవితి పండగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ తెలిపారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గణేష్ మండపాలలో కొలువు తీరుతాడని తొమ్మిది రోజులు పూజలు అందుకుంటాడని గణేశునికి పూజ చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని చిన్న పెద్ద తేడా లేకుండా వీధి వీధులలో గణేశుడు కొలువు తీరుతాడని దేశం మొత్తం ఘనంగా జరుపుకునే పండగ వినాయక చవితి అని మరొకసారి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## అబ్దుల్లాపూర్మెట్ ప్రజలకు జిఎన్ఆర్ కాలనీ ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్



**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** వినాయక చవితి పండగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ తెలిపారు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గణేష్ మండపాలలో కొలువు తీరుతాడని తొమ్మిది రోజులు పూజలు అందుకుంటాడ ని గణేశునికి పూజ చేస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని చిన్న పెద్ద తేడా లేకుండా వీధి వీధులలో గణేశుడు కొలువు తీరుతాడని దేశ మొత్తం ఘనంగా జరుపుకునే పండగ వినాయక చవితి అని మరొకసారి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.




## ఉత్సాహంగా న్యూ ఎరా కళాశాల ‘సంకల్ప్ దివస్’ వేడుకలు..

**ప్రజావినికిడి, (ముషీరాబాద్):** చిక్కడపల్లిలోని న్యూ ఎరా కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం బాగ్ లింగంపల్లిలో ‘సంకల్ప్ దివాస్’ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,ర్యాంప్ వాక్ లు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రాజు నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని



ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఆరేళ్లు కష్టపడి చదివితే, మిగతా 60 సంవత్సరాలు సుఖపడతారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా న్యూ ఎరా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రావణ్ కుమార్ సీఐ రాజు నాయక్‌ను సత్కరించారు.

## గణేష్ మండపంలో నిమజ్జనం రోజున కరెంటు వైర్లతో జాగ్రత్తగా ఉండండి

### కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు



**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** వినాయక చవితి పండుగ సందర్భంగా మండపాలలో నిమజ్జనం రోజుల్లో ఊరేగింపు సందర్భంగా రోడ్డుపైన కరెంటు వైర్లతో మరి పిల్లలు జాగ్రత్త ఉండాలని వర్షాకాలం కాబట్టి చెరువులలో నదులలో నిమజ్జనం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని ఎక్కువ లోతు పోకుండా దగ్గర్లోనే మీ ప్రాంతం పరిధిలో చెరువులో నిమజ్జనం చేయాలని కరెంటు స్తంభాలను తాకకుండా తగిన జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని అందరూ ఈ వినాయక చవితి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అందరూ చల్లగా ఉండాలని అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు మీ కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు..

## ట్రాన్స్ జెండర్స్ రాష్ట్రస్థాయి సమావేశం..




**ప్రజావినికిడి,(మాలక్ పేట):** మలక్‌పేటలోని వికలాంగులు, సీనియర్ సిటిజన్లు %ఒ% ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం **(PwDSC&TGP)** డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి శిబిరం నిర్వహించబడింది.ట్రాన్స్‌జెండర్ గుర్తింపు కార్డులు అదేవిధంగా ఆధార్ నవీకరణలు/రిజిస్ట్రేషన్‌లకు సంబంధించిన సేవలను అందించడానికి ఈ శిబిరాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు.దీనిని వాసవి కిన్నెర్ వెల్ఫేర్ సొసైటీ, అలయన్స్ ఇండియా మరియు వికల్ప్ (ప్రజ్వల)సాంకేతిక సహకారంతో వికలాంగులు, సీనియర్ సిటిజన్లు %ఒ% ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత విభాగం మరియు క్వీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ చొరవ ద్వారా,210 మంది ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు సేవలను పొందగలిగారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని DEPwDSC&TGP డైరెక్టర్ శ్రీమతి బి. శైలజ మాట్లాడుతూ, ఈ సేవలను పొందడంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ ఇబ్బందులను పరిష్కరించడానికి, సమాజానికి సులభంగా యాక్సెస్ మరియు మద్దతు ఉండేలా విభాగం ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించింది.

## పర్యావరణాన్ని కాపాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం



**ప్రజావినికిడి, (ముషీరాబాద్):** ఈ2 ఓపెన్ సాఫ్ట్ వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మట్టి గణపతులను సహోద్యోగులకు జై గణేశ భక్తి సమితి రాష్ట్ర కార్యదర్శి అంగనీ బాలరాజు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగనీ బాలరాజు మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మట్టి గణనాథులని ప్రతిష్టించి పూజించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళము అవుతామని తెలియజేశారు.ఈ సందర్భంగా సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## భద్రాద్రి జిల్లా డీఎస్సీడిఓ గా శ్రీలత పదవీ బాధ్యతల స్వీకరణ...

### కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్ సిడిఓ..

**ప్రజావినికిడి,(భద్రాద్రి):26,** భద్రాద్రి కొత్తగూడెం, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారిగా శ్రీమతి ఏ.శ్రీలతను నియమిస్తూ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లా డీఎస్సీడీవో కార్యాలయంలో సిబ్బంది సమక్షంలో శ్రీలత మంగళవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి అనసూయ వారిని సాదరంగా ఆహ్వానించడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను అలాగే అదనపు కలెక్టర్ వేణు గోపాల్ ను శ్రీలత మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వడం జరిగింది.




## సాదాబైనామాల పరిష్కారానికి దారి చూపిన భూభారతి..

### తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం..

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి (హైదరాబాద్):** భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు.

సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు.సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు



న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు.

పిసాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు.

రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల,ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఫెడరేషన్ లో నియంతృత్వ పోకడల్లేవ్..!


## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య..

ఫెడరేషన్ లో నిబద్ధతగా కష్టపడే వారికే గుర్తింపు.. మన ఐక్యతే వారికి సమాధానం..

ఫెడరేషన్ ఎవరికి భయపడదు..

రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ ఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం..

టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మహాసభ సన్నాహక సమావేశం..









**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో ఇలాంటి నియంతృత్వ పోకడలు లేవని, జర్నలిస్టుల ఐక్యతనే సంఘం బలం బలగమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి వద్ద పావని ఫామ్ హౌజ్ లో రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫెడరేషన్ మూడవ మహాసభల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య,రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘు రాజశేఖర్ లు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ,ఎం. సైదులు ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా నియోజకవర్గాల నుండి ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్,రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్టులు గణేష్, శ్రీనివాసాచారి, చంద్రశేఖర్,సురేష్, ఎండి ఖాజా పాషా (కేపీ) జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు పలువురు నియోజకవర్గాల అధ్యక్ష,కార్యదర్శులు ఇతర జర్నలిస్టులు తమ అభిప్రాయాలను సద దృష్టికి తెచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య జర్నలిస్టులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. వచ్చే నెల త్వరలోనే నిర్వహించనున్న టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ బలోపేతం చేద్దామంటూ జర్నలిస్టులను కోరారు. జర్నలిస్ట్ హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. నియంతృత్వ ధోరణి పోకడలకు టిడబ్ల్యూజేఎఫ్ ఎల్లప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి సంఘంలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని సూచించారు. జర్నలిస్టుల అభీష్టం మేరకే కమిటీల ఎన్నిక ఉంటుందని గుత్తాధిపత్యం, ఇతర రికమండేషన్లు చెల్లవని చెప్పారు.
పనిచేసే వారికి పదవులు లభిస్తాయని సంఘం వారికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఇతర సంఘాలలో ఇలాంటివి చాలా అరుదని అన్నారు. ఇష్ట రాజ్యాంగ ఏకచత్రాధిపత్యంతో సొంత నిర్ణయాలు చలామణి అవుతాయని కానీ ఫెడరేషన్ మాత్రం ఒక నిజాయితీ నిబద్ధత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. ఫెడరేషన్ గత కొద్ది కాలంలో పెద్ద ఎత్తున బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాల నుండి వలసలు పెరిగాయని జర్నలిస్టులు నిబద్ధత కలిగిన ఫెడరేషన్ సంఘానికి మద్దతుగా వస్తున్నారని ఇది ఎంతో శుభ పరిణామం అని బసవ పున్నయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలు ఏ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీకి అభ్యంతరం లేదని జర్నలిస్టుల అభిప్రాయమే రాష్ట్ర కమిటీ అభిప్రాయం అని స్పష్టం చేశారు. సంఘంలోని జర్నలిస్టుల్లో ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు ఇతర సంఘాల నాయకులు కుట్ర పన్నుతున్నారని వారి బారిన పడకూడదని సూచించారు. కనివిని ఎరుగని రీతిలో ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా మహాసభలు జరగాలన్నదే తమఅభిమతం అని తెలిపారు.

### రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీ

రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూఎఫ్ సమన్వయ సన్నాహక కమిటీనీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ప్రకటించారు. ఇందులో అనేక విభాగాలకు సంబంధించిన కమిటీలను నిర్ణయించారు. ఆహ్వాన కమిటీ, ప్రచార కమిటీ,సభా ప్రాంగణ కమిటీ, భోజనాల నిర్వహణ కమిటీలతో పాటు మరికొన్ని కమిటీలను వారు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా ఆహ్వాన కమిటీలో టిడబ్ల్యూజెఎఫ్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల ఆహ్వాన కమిటీ చైర్మన్ గా చిలీవేరు సురేష్, అధ్యక్షులుగా వి. రఘుపతి, కార్యదర్శిగా శ్రీనివాసాచారి, కోశాధికారిగా నోముల శ్రీశైలం,ఉపాధ్యక్షులు శేరిబాయి గణేష్, లక్కాకుల రమేష్ కుమార్,యాదగిరి, ఆంజనేయులు, నరసింహారెడ్డి,సిహెచ్ రాజు,సురేందర్, డి. శంకర్,సహాయ కార్యదర్శిగా ఎం. సైదులు,జోగు శ్రీనివాస్, ఎస్. చంద్రశేఖర్, మిద్దెల సత్యనారాయణ, నరేష్,జగన్, నరసింహ, రఘునందన్,ఈసీ మెంబర్లుగా వివిధ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఉన్నారు. గౌరవ అధ్యక్షులుగా బి. దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా జిల్లా మహాసభ నిర్వహణ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. సమన్వయ కమిటీ, ప్రచార కమిటీ, జర్నలిస్టుల సమీకరణ తదితర కమిటీల తోపాటు 60 మందితో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.

### రంగారెడ్డి జిల్లాలో ఫెడరేషన్ తడాఖా చూపిస్తాం. ఎం.సైదులు

రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలలో తమ సంఘం తడాఖాను చూపిస్తామని రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. సైదులు ధీమా వ్యక్తం చేశారు. సన్నాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,సభ కోసం వివిధ విభాగాల సన్నాహక కమిటీలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్యతో కలిసి ప్రకటించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ
రంగారెడ్డి జిల్లాలో అనేక నియోజకవర్గాల్లో ఫెడరేషన్ ఎంతో బలపడుతుందని జిల్లాలో దాదాపు 400కు పైగా జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం శుభపరిణామం ఆయన అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనలు సలహాలు మద్దతు ఎంతో అండగా నిలిచిందన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం ప్రతి జర్నలిస్టు బాధ్యత తీసుకోవాలని సూచించారు. చిన్న పెద్ద నాయకులు కార్యకర్తలు అనే భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో మహాసభలను విజయవంతం చేయాలని సైదులు సూచించారు.

---


# మేకల దొంగల ఆటకట్టు

## రెండు గ్రూపుల వారి అరెస్ట్ -భారీగా నగదు, కార్లు స్వాధీనం

నల్లగొండ,**ఆగస్టు26ప్రజావినికిడి**
ఆవులే కాదు.. మేకలు, గొర్రెల దొంగలు కూడా బయలుదేరారు. రాత్రుల్లో కార్లలో రావడం.. సైలెంట్ గా ఎత్తుకెళ్లడం. మంగళవారం నల్గొండ జిల్లాలో నాలుగు జిల్లలకు చెందిన దొంగల ముఠాను జిల్లా పోలీసులు పట్టుకున్నారు. మేకల దొంగలను అరెస్టు చేసిన తర్వాత వాళ్ల ప్లాన్ లు.. వాళ్ల దగ్గర ఉన్న డబ్బు, వాహనాలు చూసి షాకయ్యారు పోలీసులు. పట్టుబడిన వారిలో నాలుగు గ్యాంగ్ లలో మొత్తం 16 మంది సభ్యులు ఉన్నారు. వీళ్లంతా 26 నేరాలలో 200 లకు పైగా మేకలను దొంగిలించినట్లు పోలీసులు చెబుతున్నారు. వీరి వద్ద 2 లక్షల 46 వేల రూపాయల నగదు, 2 లక్షల 75 వేల రూపాయల విలువైన 22 గొర్రెలు, రూ. 47 లక్షల విలువై 8 కార్లు స్వాధీనం చేసుకున్నారు. గతంలో 30కి పైగా నేరాలలో జైలు జీవితం గడిపినా నిందితుల ప్రవర్తన మారలేదని పోలీసులు అంటున్నారు. శాలిగౌరారం బైరవోనిబండ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి వీరిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. దొంగిలించిన మేకలను సంతలలో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నారు. వీరు నాలుగు గ్యాంగ్ లుగా ఏర్పడి దొంగతనాలు చేస్తున్నారు. సంపంగి వెంకటేష్, వెంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సంపంగి శారద, వరికుప్పల రవి అలియాస్ చింటూ, గండికోట శివ కుమార్ , అమ్ములూరి విజయ్ , వరికుప్పల రాజు , లింగాల అశోక్ , ఉండం కళ్యాణి , కొటేశ్ అలియాస్ లడ్డు , కనుకుల బేబీ అనే ఎనిమిది మంది రెండు గ్యాంగులుగా ఏర్పడి మునుగోడు, గుర్రంపూడు, నిడ్మనూర్, డిండి, కేతేపల్లి, వాడపల్లి, మర్రిగూడ, చింతపల్లి, మల్లెపల్లి, యాచారం, బాలానగర్, సిద్దాపూర్, కడ్తాల్, కొత్తూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇంకో గ్యాంగ్ లో వినోద్, ప్రసాద్, సహదేవ్, కలసి ఒక గ్యాంగ్ గా ఏర్పడి చిట్యాల, భవనగిరి అన్ని మండలాలలో 26 దొంగతనాలలో దాదాపు 200 మేకలను దొంగతనం చేశారని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

# సాదాబైనామాల క్రమబద్ధీకరణ

హైదరాబాద్ **ఆగస్టు26ప్రజావినికిడి** రాష్ట్రంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అడ్డంకి తొలగిపోయింది. 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించేందుకు హైకోర్టు అనుమతించింది. సాదాబైనామాల క్రమబద్దీకరణకు 2020 అక్టోబర్ 10న రాష్ట్ర ప్రభుత్వం జివో విడుదల చేసింది. ఈ జిఒ పై 2020 నవంబర్‌లో ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. చట్టంలో అవకాశం లేకుండా ఎలా క్ర మబద్ధీ కరిస్తారని ప్రశ్నించింది. కొత్తగా తెచ్చిన భూభారతి చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ అంశం పొందుపర్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ వివరణతో సంతృప్తి చెం దిన కోర్టు సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అంగీకరిస్తూ కేసు విచారణను ముగించింది.




## దాతృత్వాన్ని చాటుకున్న టిఆర్ఎస్ యువ నాయకులు పుంటికూర జయంత్ రెడ్డి

### వినాయక చవితి సందర్భంగా రామేశ్వరం గ్రామ పంచాయతీలోని వివిధ యూత్ లకు వినాయక విగ్రహాల వితరణ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ నిర్విఘ్నం కురుమే దేవా సర్వకార్యేషు సర్వదా భగవంతుడు మనకు ఇచ్చిన దాంట్లో కొంతైనా తిరిగి ఆయన సేవకు అర్పితం చేసుకుంటే ఆ సంతోషమే వేరు అనే మాటకు నిజమైన అర్థం తెలిపిన బి ఆర్ ఎస్ యువ నాయకులు పుంటి కూర జయంత్ రెడ్డి ఫారుక్ నగర్ మండలం రాయికల్ గ్రామ పంచాయతీలోని యువకుల అభీష్టం మేరకు గణపతి విగ్రహాలను వితరణచేసి తన భక్తిని చాటుకున్నాడు. రామేశ్వరం గ్రామపంచాయతీ లోని జేజీయం యూత్, రామలింగేశ్వర యూత్,నగర భేరి యూత్,మహాదేవ యూత్ లకు గణనాథులను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ యూత్ లకు చెందిన యువకులు పుంటి కూర జయంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారి చేపట్టే పనులలో విజయం సాధించాలని కోరుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.





# ప్రకృతి ప్రేమే...

# వినాయక పూజ !


## భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

## నవరాత్రి ఉత్సవాల పరమార్థమే వేరు

## గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

## కాణిపాకంలో వరసిద్ధి వినాయకుడు

**నేడు వినాయక చవితి పర్వదినం**



**హైదరాబాద్ ఆగస్టు26ప్రజావినికిడి**

భారతీయ సాంప్రదాయాలు, పండగలు అన్నీకూడా ప్రకృతితో ముడిపడి ఉన్నవే. ప్రకృతిని ఆరాధించడం మనజీవితంలో నిత్యకృత్యం. ప్రకృతితో ముడిపడి ఉన్న పంచభూతాలను ఆరాధించడం వేదకాలం నుంచే ఉంది. మట్టితో గణపతులను చేయడం, పూలూపత్రి పెట్టడం, అవన్నీ చెరువులో వేయడం వెనక ప్రకృతి పరమార్థం దాగివుంది. మన పండగలన్నీ ప్రకృతి ఆరాధనతో మమేకమై వుంటాయి. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. వినాయక పూజలో ఉపయోగించే పత్రిలో విశేష ఔషధ గుణాలు ఉన్నాయి. గోరంత పత్రి పెడితే చాలు కొండంత వరాలు గుప్పిస్తాడు. అందుకే వినాయక పూజ అంటే అందరికీ ఇష్టం. వారిని ప్రోత్సహించడం ద్వారా ప్రకృతికి పాటుపడేలా చేయాలి. ఉండ్రాళ్ళ నైవేద్యానికే మహదానందపడిపోతాడు విఘ్నేశ్వరుడు. ఒక్క వినాయకుడికే పత్రిపూజ ఎందుకు చేస్తాం? ఎందుకంటే ఆయన గజముఖుడు కదా! ఏనుగుకు ఇష్టమైనవి ఆకులే కదా! అందుకే ఈ పత్రి పూజ. ఏకవింశతి... అంటే ఇరవైఒక్క రకాల పత్రితో గణేశుణ్ణి పూజిస్తాం. గజాననుడని కీర్తించినా, మూషిక వాహనుడని మొక్కినా, సర్వవిఘ్నాలకు అధినాయకుడని శిరస్సు వంచినా తొలిపూజలు దక్కేదతనికే. అందుకే భాద్రపద శుక్ల చవితి రోజున భక్తి శ్రద్ధలతో వినాయక పూజ చేసుకోవడం పుణ్యప్రదం.. మోక్ష దాయకం! అయితే ప్రకృతిని ఆరాధిస్తున్న మనం..దాని విధ్వంసాన్ని పట్టించుకోవడం లేదు. ప్రకృతి పరిరక్షణ చర్యలను పెద్దగా గుర్తించడం లేదు. దీనినుంచి బయటపడే మార్గాలను ఆలోచించాలి. విఘ్నాలను నివారించే వినాయకుని పూజతో మనం పండగను జరుపుకొంటాం. గణపతి అంటే ప్రకృతి ప్రియుడు. ఆయనకు మనం చేసే పూజ అంతా ప్రకృతి ఆరాధన కిందకే వస్తుంది. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్య రహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. మనం పూజించే మారేడు, ఉత్తరేణి వంటివి ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల వీటిని కాలుష్యం నుంచి కాపాడుతాయి. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటుచేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతి ఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. ఇవన్నీ ప్రకృతికి దగ్గరగా ఉండేలా చూడాలి. అలాగే ప్రకృతి పరిరక్షణ ద్వారా పండగల పరమార్థం తెలుసుకోవాలి. గణపతి నవరాత్రుల కోసం ఖర్చు చేసే మొత్తాన్ని ప్రకృతి పరిరక్షణకు ఉపయో గిస్తే కరోనా లాంటి వైరస్‌లు మనలను ఏమీ చేయలేవు. వినాయకచవితి పర్వదినంలో మనం అనేక పుష్పాలు, ఫలాలతో స్వామిని పూజిస్తాం. నేత్ర, మూత్ర, చర్మ సంబంధమైన రోగాలతోపాటు మరికొన్ని ఇతర వ్యాధులకు మంచి మందుగా పనిచేస్తుందీ పత్రి. అంతేకాక ఆ పత్రి నుంచి వెలువడే సుగంధాన్ని పీల్చడం వల్ల కూడా స్వస్థత చేకూరుతుంది. పత్రిని మనం చేత్తో ముట్టుకోవడం వల్ల అందులో ఉండే వృక్ష సంబంధ రసాయన పదార్థాలు కావలసిన మోతాదులో చర్మం ద్వారా మన శరీరం లోకి శోషణం చెంది ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. తొమ్మిది రోజుల తర్వాత వినాయకుణ్ణి బావుల్లో, నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఇలా ఎందుకు చేయడం అంటే కలుషితమైన ఆ నీటిని శుభ్రం చేయడానికి ఈ 21 పత్రాలు ఉపయోగపడతాయట. అందుకే తొమ్మిది రోజుల పూజ తర్వాత విగ్రహంతో పాటు ఆకులను కూడా నీళ్లలో వదిలేసి వస్తారు. ఇవి ఇరవైమూడు గంటలయ్యాక తమలో ఉన్న ఔషధగుణాల ఆల్కలాయిడ్స్‌ని నీళ్లలోకి వదిలేస్తాయి. దాని వల్ల నీటిలో ఉండే బాక్టీరియా నిర్మూలన జరిగి నీళ్లల్లో ఆక్సిజన శాతం పెరుగుతుంది. వినాయక పూజ వల్ల మనకు విఘ్నాలు తొలగి అనుకున్న పనులన్నీ చక్కగా జరుగుతాయి. పిల్లలకు పత్రి సేకరణ వల్ల వృక్ష విజ్ఞానంతో పాటు వినోదం, పర్యావరణం పట్ల స్నేహభావం కలుగుతాయి. చెరువుల్లో మట్టిని తవ్వి తీసుకుని వచ్చి వినాయకుడిగా చేసి, మళ్లీ చెరువలోనే పూజించిన పత్రీపూలతో నిమజ్జనం చేయడం వెనక శాస్త్రీయత ఉంది. మట్టిని తీసి మళ్లీ అది ఎరువుగా, చెరువు నీరు కాలుష్యరహితంగా కావడానికి జరిగే ప్రక్రియ ఇందులో ఇమిడి ఉంది. అందుకే వినాయకచవితి ఎన్నో ప్రత్యేకతలు కలిగిన పర్వదినంగా చూడాలి. ఏటా కొన్ని వేల గణపతి విగ్రహాలను రంగులతో అలంకరించి మండపాల్లో ఏర్పాటు చేయడాన్ని చూస్తుంటాం. అలాగే ప్రతిఇంట్లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజ నిర్వహిస్తాం. వీటిని మట్టితో తయారుచేస్తేనే మన పర్యావరణం కాపాడకున్నవారం అవుతాం. ఇటీవల కొంతకాలంగా విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ ప్యారిస్, రసాయనాలు కలిగిన రంగులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వినాయక నిమజ్జనంతో ఈ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చెరువులు, కుంటలు, తటాకాలు, బావులు, నదులకు పర్యావరణ నష్టం జరుగుతోంది. ఈ జలాల్లో నివసించే అనేక జీవకోటి మనుగడకు విఘాతం ఏర్పడుతోంది. అలాగే నీరు కలుషితం అవుతోంది. దీంతో మళ్లీ ఇది వాడడానికి వీలు లేకుండా హైదారాబాద్ హుస్సేన్ సాగర్‌లా కాలుష్య కాసారంగా మారుతున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వాడాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మట్టి గణపతులను తయారుచేయడం ద్వారా కొంతయినా పర్యావరణం కాపాడుకోగలం. ఇంట్లో పూజించే చిన్న చిన్న వినాయక విగ్రహాలను పూర్తిగా మట్టితో తయారుచేస్తే అవి పర్యావరణహితంగా వుంటాయి. నీటిలో సులభంగా కరిగిపోతాయి. ఎలాంటి రంగులను వాడకపోవడంతో నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉండదు. ఇక వీధుల్లో ప్రతిష్టించే పెద్ద విగ్రహాల తయారీలోనూ మట్టినీ, పర్యావరణ హితమైన రంగుల్నీ వాడటం ద్వారా పర్యావరణానికి మేలు చేయొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఇటువంటి విగ్రహాల వల్ల నిమజ్జన సమయంలో జలాలు కలుషితం కావని చెబుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఈ వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా స్వచ్ఛమైన ప్రకృతి కోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పెద్ద పెద్ద చెరువులూ, తటాకాలూ, కుంటల్లో వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసి పర్యావరణానాన్ని దెబ్బతీయకుండా చేస్తే అంతకు మించిన పర్యావరణపరిరక్షణ మరోటి ఉండదు.

-------------
----------

### భక్తిశ్రద్ధలకు ప్రతీక వినాయక చవితి

**ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు మనం వినాయకచవితి పండుగని జరుపుకుంటాము. గణపతిని పూజించకుండా ఎలాంటి శుభ కార్యమూ తలపెట్టం. ఎందుకంటే, ఆయన కృపాకటాక్షాలతో సకల కార్యాలు నిర్విఘ్నంగా నెరవేరుతాయని శాస్త్రవచనం. ఏ పండగ రోజు లేని భక్తి శ్రద్ధలు వినయక చవితి రోజు ప్రదర్శిస్తారు. వినాయకుడికి కోపం రావద్దన్న స్పృహ చిన్నతనం నుంచే మన పెద్దలు అలవాటు చేశారు. అందుకే వినాయకచతుర్థి రోజు అందరూ ప్రాతఃకాలానే లేచి అభ్యంగన స్నానమాచరించి పట్టుబట్టలు లేదా శుభ్రమైన వస్త్రాలు ధరించి వినాయక పూజకు సిద్ధం అవుతారు. భాద్రపదమాసంలో వానలు పడుతూ, ఎక్కడికక్కడ చిత్తడిగా, బురదగా ఉంటుంది. గుంటల్లో నీళ్ళు నిలిచి సూక్ష్మక్రిములు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో వినాయకునికి ఔషధ గుణాలున్న పత్రితో పూజ చేయడంవల్ల ఇంట్లో వాతావరణం బాగుండి, సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. గణపతి నవరాత్రి ఉత్సవాల పేరుతో తొమ్మిది రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఈ తొమ్మిది రోజులు యథావిధిగా వ్రతం చేసే ఆచారం ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో ఉంది. కొన్నిచోట్ల రానురాను మరుగున పడుతోంది. కొందరు పూజ ముగిసిన తర్వాత వినాయకుని విగ్రహాన్ని తొలగించినప్పటికీ పత్రిని మాత్రం కనీసం తొమ్మిది రోజులు ఇంట్లోనే ఉంచి తర్వాత నదిలో నిమజ్జనం చేస్తారు. అంటే, పదిరోజులపాటు మనం ఔషధ గుణాలున్న పత్రి నుండి వచ్చే గాలిని పీలుస్తాం. తొమ్మిది రోజుల తర్వాత సమీపంలోని నదిలోనో, చెరువులోనో నిమజ్జనం చేయడం వల్ల కూడా లాభమే చేకూరుతుంది. పత్రిలోని ఔషధ గుణాలలో కొన్నయినా ఆ నీటిలో చేరతాయి. ఆ రకంగా అవి నీటిలోని క్రిములను నశింపజేస్తాయి. ఆ నీటిని తాగినప్పుడు అనారోగ్యాలు కలగవు. తొమ్మిదిరోజులు జరిపే పూజ వల్ల ఆరోగ్యపరంగా సత్ఫలితం కలుగుతుందని నమ్మటం మూఢనమ్మకం కాదు! శాస్త్రీయంగా ఇది నిజమే. వినాయక వ్రతం ఆచారం వెనుక ఉన్న ఆయుర్వేద పరమైన కారణం ఇది. వినాయకుని ఆరాధనలో ఆధ్యాత్మిక రహస్యాలు ఎన్నో ఉన్నాయని చెప్పేందుకు ఓ గొప్ప ఉదాహరణ ఆయన అవతారాలు. ముద్గల పురాణం ప్రకారం వినాయకుడు ఎనిమిది అవతారాలను ధరించాడు. వక్రతుండుడు; ఏకదంతుడు; మహోదరుడు; లంబోదరుడు; గజాననుడు; . వికటుడు; విఘ్నరాజు; . ధూమ్ర పర్ణుడు. ఈ పూజా సామాగ్రినంతా సిద్ధం చేసుకొని, మండపాన్ని ఏర్పరచి మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఆవాహన చేసి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. స్వామికి ఇష్టమైన కుడుములు, అపూపములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పాయసం, పానకం, వడపప్పు మొదలైన నైవేద్యాలు సమర్పించి, వ్రతకథను చదువుకొని, కథాక్షతలని శిరస్సున ధరించి, బ్రాహ్మణులను సత్కరించి, ఆనందంతో అందరు కలసి ప్రసాదాలని స్వీకరించి, గణేశ భజనలతో, కీర్తనలతో, పురాణశ్రవణంతో ఆయన మీదే మనసు లగ్నం చేసి, ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పండగను జరుపుకుంటాము. వినాయక చవితి సందర్భంగా ఈ పండుగ ప్రాధాన్యతను, వినాయకుని విశిష్టతను ఏటా ఆచరిస్తుంటాం.**


-------

### గణపతికి అనేకచోట్ల ప్రత్యేక ఆలయాలు

వినాయకుడు విఘ్నాలను తొలగిస్తాడు కనుక ఆయనకే తొలిపూజ చేయడ ఆచారంగా వస్తోంది. విఘ్నేశ్వరుడు ప్రమథగణాలకు అధిపతి గనుక గణపతి అంటారు. అనేక పేర్లతో అలరారుతున్న గణనాధుడికి ప్రపంచ్యాప్తంగా పూజలు నిర్వహించడం హైందవ సంప్రదాయంలో భాగంగా మారింది. వినాయకుడికి ఎన్నో నామాలు ఉన్నట్లే, ఎన్నో రూపాలు కూడా ఉన్నాయి. వినాయకుడి కథ, వినాయక చవితి పూజావిధానం దాదాపు అందరికీ తెలిసినదే. వివిధ రూపాల్లో కొలువువుదీరే వినాయకుడికి ప్రత్యేక ఆలయాలు కూడా ఉన్నాయి. వరసిద్ధి వినాయక ఆలయం చిత్తూరు జిల్లా కాణిపాకం గ్రామంలో ఉంది. వరసిద్ధి వినాయకుడు ఇక్కడ స్వయంభువుగా వెలిశాడు. ఈ ఆలయంలో వినాయకుని విగ్రహం నేటికీ బావిలోనే కనిపిస్తుంది. ఈ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు తమకు ఇష్టమైన పదార్థాన్ని స్వామివారికి వదిలిపెడితే కోరికలు తీరుతాయని నమ్మకం. అలాగే, కాణిపాకం వినాయకుడు సత్య ప్రమాణాల వినాయకుడిగా కూడా ప్రసిద్ధుడు. ఇక్కడ వినాయకుని ఎదుట ప్రమాణం చేసిన వారు సత్యమే పలకాలని, అసత్యం పలికిన వారికి అనర్థాలు తప్పవని కూడా భక్తులు నమ్ముతారు. సికింద్రాబాద్‌లో గణేశ్ ఆలయం ప్రసిద్ధి చెందింది. హైదరాబాద్‌లో అలా నాలుగైదు ఆలయాలు ప్రత్యేకంగా ఉన్నాయి. ఇకపోతే మహారాష్ట్రలోని ముంబైలో వరసిద్ధి వినాయకుడు కూడా బాగా ప్రసిద్ధి. ఇక్కడ వ్యాపారవేత్తలు తమారాధ్య దైవంగా కొలుస్తారు. కేరళలోని మధుర మహాగణపతి ఆలయం ఒకప్పుడు శివాలయం. పరమశివుడు మదరనాథేశ్వరునిగా ఇక్కడ వెలశాడు. స్వయంభువుగా వెలసిన శివలింగానికి తుళురాజులు ఆలయం నిర్మించారు. మదరు అనే వృద్ధురాలు ఈ శివలింగాన్ని కనుగొనడంతో ఆమె పేరిట ఇక్కడి శివుడు మదరనాథేశ్వరునిగా ప్రసిద్ధి పొందాడని ప్రతీతి. మైసూరు రాజ్యాన్ని పరిపాలించిన టిప్పు సుల్తాను చాలా ఆలయాలపై దాడులు చేసినట్లుగానే ఈ ఆలయంపైనా దాడి చేయడానికి వచ్చాడని చెబుతారు. మూషిక వాహనుడైన వినాయకుడు నెమలి వాహనంపై కనిపించే అరుదైన ఆలయం ఇది. అందుకే ఇక్కడ వెలసిన వినాయకుడు మయూరేశ్వరుడిగా ప్రసిద్ధి చెందాడు. స్థానికులు 'మోరేశ్వర్' అని కూడా అంటారు. మయూరేశ్వరుడు వెలసినందున ఈ క్షేత్రానికి 'మోర్గాంవ్' అనే పేరు వచ్చింది. ఇది మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉంది. మహారాష్ట్రలో ప్రాచీన వినాయక క్షేత్రాలు ఎనిమిది ఉన్నాయి. వీటిని అష్ట వినాయక



క్షేత్రాలని అంటారు. అష్ట వినాయక క్షేత్రాలకు తీర్థయాత్రగా వెళ్లేవారు మోర్గాంవ్‌లోని మయూరేశ్వరుడి దర్శనంతో యాత్రను ప్రారంభించడం ఆనవాయితీ. ఇకపోతే రాజస్థాన్‌లోని రణ్‌థాంబోర్ కోటలో ఉన్న ఈ ఆలయంలోని వినాయకుడిని 'ప్రథమ గణేశ' అని కూడా అంటారు. దేశంలో ఇదే మొట్టమొదటి వినాయక ఆలయంగా భావిస్తారు. ఈ ఆలయంలో వెలసిన త్రినేత్ర గణేశ విగ్రహం దాదాపు ఆరున్నర వేల ఏళ్ల కిందటిదని అంచనా. రుక్మిణీ కృష్ణుల వివాహం జరిగినప్పుడు వారు తొలి ఆహ్వాన పత్రికను ఇక్కడి ప్రథమ గణేశునికే పంపారని స్థలపురాణ కథనం. అప్పట్లో రణ్‌థాంబోర్ కోటపై అల్లాఉద్దీన్ ఖల్జీ దాడి చేశాడు. మధ్యప్రదేశ్‌లోని పురాతన నగరమైన ఉజ్జయినిలో వెలసిన గణపతి ఆలయం ఇది. శైవక్షేత్రంగా, శక్తిపీఠంగా పేరుపొందిన ఉజ్జయినిలో వెలసిన ఈ గణపతి భక్తుల చింతలను తీర్చుతాడని, అందుకే ఇక్కడి గణపతిని చింతాహరణ గణపతి అని, చింతామణి గణపతి అని కూడా అంటారు. ఈ ఆలయంలోని గణపతి స్వయంభువుగా వెలిశాడు. వృద్ధి, సిద్ధి సమేతంగా భక్తులకు దర్శనమిస్తాడు. ఉజ్జయినిలోని మహాకాలేశ్వ రుడిని, మహాకాళిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు మహాకాళేశ్వర ఆలయానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతామన్ గణపతి ఆలయాన్ని కూడా తప్పనిసరిగా దర్శించుకుంటారు. పాండిచ్చేరిలో ఉన్న గణేశాలయం కూడా బాగా ప్రసిద్ధి చెందిందినదే. ఇక్కడ ని÷-య పూజలు జరుపుతుంటారు.



# ఆమె ఓ అవినీతి అనకొండ

**తాటకిలా అందరినీ తొక్కి పెట్టారు**

**డబ్బు సంపాదనే ధ్యేయంగా పరిపాలన**

**మంత్రులను కూడా లెక్కచేయని వైనం**

**ఓ ఐఎఎస్ అధికారి అంటూ భూమన వీడియో విడుదల**



తిరుపతి,**ఆగస్టు26ప్రజావినికిడి**
వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో అవినీతికి పాల్పడి అరెస్టు అయిన ఓ మహిళా అధికారిణపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యాలు చేశారు. ఆమె అవినీతిలో అనకొండ లాంటిదని తీవ్ర విమర్శలు గుప్పించారు. తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై మంత్రి నారాయణ చేసిన కామెంట్స్ నేపథ్యంలో భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. సదరు అవినీతి అధికారి గతంలో మంత్రులను సైతం పూచికపుల్లలా చూసిందన్నారు. కనీసం తన శాఖకు సంబంధించిన మంత్రులను కూడా లెక్క చేయదంటూ ఆమె తీరును తప్పుపట్టారు. ఆమెకు డబ్బులు సంపాదించడమే తప్ప ఎలాంటి నైతిక విలువలు లేని అధికారని, తాటకి లాగా కింది స్థాయి అధికారుల పట్ల వ్యవహరించారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో తాము రోడ్లు వేస్తున్న సమయంలో అ అధికారి టీడీఆర్ బాండ్ల ద్వారా వందల కోట్లు కొట్టేయాలనే ప్లాన్ వేస్తే దానిని తాము అడ్డుకున్నామని, ఇది తట్టుకోలేక ఆమె నెల్లూరు జిల్లా నేతలకు తాము రెండు వేల కోట్లు దోచుకున్నామంటూ ప్రచారం చేయించిందన్నారు. ఆ అధికారి గత 35 ఏళ్లుగా ఎక్కడ పనిచేసినా అవినీతికి పాల్పడుతూ వందల కోట్లు దోచుకుందని ఆరోపించారు. మీ అవినీతి గురించి మాకు బాగా తెలుసు అని అత్యున్నత న్యాయస్థానం సైతం ఆమె గురించి వెటకారంగా చెప్పిందన్నారు. రోజూ ఆమె ధరించే చీర లక్షన్నర రూపాయలు అని.. 50 లక్షల రూపాయలకంటే విలువైన విగ్గులు ఆవిడకు 11 ఉన్నాయి అని.. ఒక్కో రోజు ఒక్కో విగ్గుతో దర్శనమిస్తుంటారంటూ భూమన సంచలన వ్యాఖ్యలు చూశారు. వైకాపా హయాంలో ఆ అధికారిణి పురపాలక శాఖ బాధ్యతలను పర్యవేక్షించారు. తన శాఖ మంత్రులను సైతం లెక్కచేయలేదు. డబ్బు సంపాదించడమే తప్పు.. ఏ నైతిక విలువలూ లేని మనిషి. ఒక్క మాటలో చెప్పాలంటే ఓ తాటకిలా కింది అధికారుల పట్ల ఆమె వ్యవహరించారని భూమన తీవ్ర విమర్శలు చేశారు.


# ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

## హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష

నల్గొండ,**ఆగస్టు26ప్రజావినికిడి** బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు. బాలిక ఫ్యామిలీకి రూ.10 లక్షలు పరిహారం అందించాలని తీర్పులో పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

## తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు



అమరావతి,**ఆగస్టు26ప్రజావినికిడి**
వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు (ఐ।శా శ) కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో మంగళవారం
ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు- సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం, ఆ తర్వాత తూర్పు ఆగ్నేయ దిశలో తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు- సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

# గవర్నర్లకు విచక్షణాధికారం

## ఆర్థిక బిల్లులును కూడా అడ్డుకోవచ్చు

## ఇది సమస్యాత్మ అంశమని సుప్రీం అభిప్రాయం

న్యూఢిల్లీ,**ఆగస్టు26ప్రజావినికిడి** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

# విశాఖలో రెండు యుద్ధనౌకలు జాతికి అంకితం

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదన్న రాజ్‌నాథ్

విశాఖపట్నం,**ఆగస్టు26ప్రజావినికిడి** ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. పాక్ ఉల్లంఘనలరకు పాల్పడితే మరోమారు బుద్ధి చెప్పడానికి సైనిక బలగాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. కొత్తగా తయారు చేసిన యుద్ధ నౌకలు 'ఉదయగిరి', 'హిమగిరి'లను విశాఖపట్నంలో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ నౌకలను డిజైన్, స్టెల్త్, ఆయుధాలు, సెన్సార్ వ్యవస్థల్లో అత్యాధునిక సాంకేతికతో తయారు చేశారు. దేశంలోని వేర్వేరు షిప్‌యార్డులలో నిర్మించిన రెండు ఫ్రంట్‌లైన్ సర్ఫేస్ యుద్ధ నౌకలను ఒకేసారి జాతికి అంకితం చేయడం ఇదే ప్రథమం. బ్లూ వాటర్ పరిస్థితుల్లో రక్షణ బాధ్యతలను నిర్వర్తించే సామర్థం ఈ నౌకల సొంతం అని తెలిపారు. ఈ రెండు నౌకలు బహుళ పాత్రలు పోషించనున్నాయని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. స్వదేశీ యుద్ధనౌక సామర్థ్యానికి ఈ నౌకలు ప్రతీక. ఆత్మనిర్భర్ భారత్‌కి ఇవి నిదర్శనం. సాంకేతిక పరిజ్ఞానం ఈనౌకల తయారీలో ప్రతిబింబిస్తోంది. 2050 నాటికి 200 యుద్ధనౌకలు నిర్మాణం చేస్తాం అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# పర్యావరణహిత గణేశ్ విగ్రహాల తయారీ

## ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదు

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు నమోదు -అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



విజయవాడ,**ఆగస్టు26ప్రజావినికిడి** -ఎన్ఎ):ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో రెండు ప్రపంచ రికార్డులు సొంతం చేసుకున్న ఎన్టీఆర్ జిల్లా కొత్త ఉత్సాహంతో ముందుకు కదిలి పర్యావరణహిత గణేష్ చతుర్థిని జరుపుకునేలా ప్రజలను ప్రోత్సహిం చేందుకు సరికొత్త ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. అయిదువేల పర్యావరణహిత మట్టి ప్రతిమల తయారీని లక్ష్యంగా నిర్దేశించుకోగా 7,730 ప్రతిమల తయారీతో రికార్డును కైవసం చేసుకుంది. గతంలో మహారాష్ట్రలో 4,464 ఎకోఫ్రెండ్లీ వినాయక ప్రతిమలతో రికార్డు నమోదుకాగా.. మంగళవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో చేసిన ప్రయత్నం కొత్త రికార్డును లిఖించినట్లు- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారత దక్షిణాది జాయింట్ సెక్రటరీ డా. యు.ఇలియాజర్ ప్రకటించారు. ఈ రికార్డు సాధనకు కృషిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- పేర్కొని రికార్డు సాధించినందుకు సర్టిఫికెట్‌ను, పతకాన్ని కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు అందజేశారు. మెగా ఈవెంట్ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పర్యావరణంపట్ల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. గణేష్ ఉత్సవాల్లో ప్రతి అంశానికీ ఓ ప్రత్యేకత ఉందని.. ప్రజలు ఒకవైపు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూనే మరోవైపు పండగలను పర్యావరణహితంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండపాల ఏర్పాటుకు ఉచితంగా అనుమతులతో పాటు- ఉచితంగా కరెంటును రాష్ట్ర ప్రభుత్వం అందజేయడం జరుగుతోందని.. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మంత్రి లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు పండగ పవిత్రతను కాపాడుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని.. ఇందుకు స్వీయ క్రమశిక్షణ అవసరమని సూచించారు. గణేష్ విగ్రహాల తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ఉపయోగించడం వల్ల ప్రకృతి వనరులు కాలుష్యానికి గురవుతాయని.. కేన్సర్ కేసులు పెరగడానికి కాలుష్యం కూడా కారణమని పేర్కొన్నారు. ఓ గొప్ప అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేసిన వినూత్న ప్రయత్నం రికార్డు సాధనకు తోడ్పడిందని.. ఇందుకు జిల్లా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ అంటేనే వైబ్రెంట్ నగరమని.. చెత్త రహిత నగరం కేటగిరీలో నగరానికి సెవెన్ స్టార్ రేటింగ్ లభించిందని.. ప్రజా చైతన్యం, సమష్టి కృషివల్లే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. పర్యావరణ, ఆధ్యాత్మిక శోభతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుందామని.. మండపాల వద్ద స్వచ్ఛతకు ప్రాధన్యమివ్వాలని సూచించారు. త్వరలో జరిగే విజయవాడ ఉత్సవ్‌ను ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్టుగా ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా నిర్వహించనున్నట్లు- వివరించారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇది పర్యావరణంపట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చే ఓ గొప్ప కార్యక్రమమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణపట్ల ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాల్సిన అవసరముందని.. పర్యావరణ పరిరక్షణతో నగరాన్ని, రాష్ట్రాన్ని దేశాన్ని కాపాడుకుందామని పేర్కొన్నారు.
కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతమంది ప్రకృతి ప్రేమికులు ఒక్కచోట చేరి పర్యావరణ పరిరక్షణపై ప్రజలను జాగృతం చేయడం ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. విశాఖపట్నం, విజయవాడలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సమష్టిగా కృషిచేస్తున్నామని అన్నారు. నగరంలోని ఆటోనగర్‌లో కూడా కాలుష్యాన్ని తగ్గించేందుకు గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో కృషిచేయనున్నట్లు- తెలిపారు. కృష్ణమ్మ కాలుష్యానికి గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతా లక్ష్యాలను చేరుకునేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని.. వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. 20 పాఠశాలలు, కళాశాలలతో పాటు- దాదాపు 20 వరకు వివిధ అసోసియేషన్ల భాగస్వామ్యంతో కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వీఎంసీ సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు- వెల్లడించారు. సీడ్ గణేష్.. క్లే గణేష్ ప్రతిమలతో రికార్డును సొంతం చేసుకున్నట్లు- తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు మంజూరు చేయడం జరుగుతోందని.. ఇందుకు ప్రత్యేక యాప్ అందుబాటులో ఉన్నట్లు- తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని పండగ జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పీసీబీ ఈఈ ఇ.శ్రీనివాసరావు, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# పర్యావరణహిత మట్టి గణపతుల పంపిణీ..

## నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..




**ప్రజావినికిడి,(నాగోల్):**
మంగళవారం రోజు సాయి నగర్ వార్డ్ ఆఫీసులో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గణేశ్ నవరాత్రుల సందర్భంగా పర్యావరణహిత గణపతి విగ్రహాలను ప్రజలకు అందించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బి.వంశీ కృష్ణ పాల్గొని, పర్యావరణానికి అనుకూలమైన మట్టి గణపతులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.ముఖ్య అతిథులుగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ స్థానిక ప్రజలకు స్వయంగా మట్టి గణపతులను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, “మనందరంపర్యావరణ పరిరక్షణలోభాగస్వాములు కావాలి.పర్యావరణహిత మట్టి గణపతులనుఉపయోగించడద్వారా నీటికాలుష్యం,వాయుకాలుష్యం తగ్గుతుంది.పిల్లలకు కూడా ఈఅవగాహనకల్పించడం చాలాఅవసరం.పచ్చదనం,పరిశుభ్రత కోసంప్రతి ఒక్కరిసహకారంఅవసరం” అనపిలుపునిచ్చారు.కార్యక్రమానికి స్థానిక కాలనీ వాసులు, మహిళలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై మట్టి గణపతులను స్వీకరించారు.ఈ సందర్భంగా వారు జిహెచ్ఎంసి కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జీ స్టూడియోకు చిరు చిత్రం డిజిటల్ రైట్స్




అనిల్ రావిపూడి చివరిగా చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏకంగా 300 కోట్లు- కలెక్ట్ చేసి, ఫ్యామిలీ సినిమా సత్తా ఏంటో చాటింది. నామ్ థియేటర్ హక్కులను జీ స్టూడియోస్ సంస్థ భారీగానే దక్కించుకొని, గట్టిగానే లాభపడింది. ఇక ఇప్పుడు చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా విషయంలో కూడా హక్కులు జీ స్టూడియోస్ దక్కించుకున్నట్టు- తెలుస్తోంది. ఈ సినిమాకు మన శంకర వరప్రసాద్ గారు పండగకి వస్తున్నారు అనే టైటిల్‌ను అనిల్ రావిపూడి ఫిక్స్ చేశాడు. జీ స్టూడియోస్ సంస్థ డిజిటల్ రైట్స్‌తో పాటు- శాటిలైట్ రైట్స్‌ను కూడా ఫ్యాన్సీ ప్రైస్‌కి దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు- సమాచారం. దాదాపుగా డీల్ క్లోజ్ అయినట్లేనని, చిరంజీవి-అనిల్ రావిపూడి కెరీర్‌లోనే అత్యధిక డబ్బులు రాబట్టిన ఓటీటీ- డీల్‌గా ఇది నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, జీ స్టూడియోస్ సంస్థ ఈ సినిమాకు సంబంధించిన హిందీ డిజిటల్ రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్‌కు అమ్మేసింది. అయితే, సౌత్ శాటిలైట్, డిజిటల్ రైట్స్‌ను మాత్రం తన దగ్గరే ఉంచుకుంది. నిజానికి, నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సంస్థలు ఈ సినిమా రైట్స్ దక్కించుకునే ప్రయత్నం చేశాయి. అయితే, అనిల్ రావిపూడితో ప్రస్తుతం షోస్ కూడా చేస్తున్న జీ స్టూడియోస్ సంస్థ ఫైనల్‌గా డీల్ క్రాక్ చేసింది. ఇప్పటికే ఇండస్ట్రీ సమ్మె పూర్తికావడంతో, సెప్టెంబర్‌లో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతికి బరిలోకి దించబోతున్నారు. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు బీమ్స్ సంగీతం అందిస్తున్నాడు.

# వెంకటేశ్‌తో వివి వినాయక్ మరో సినిమా?






టాలీవుడ్ సీనియర్ హీరో వెంకటేష్, తన తదుపరి సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో వచ్చిన విజయాన్ని కొనసాగించాలని భావిస్తున్న వెంకీ, ఎంతో ఆలోచించి తన తదుపరి ప్రాజెక్ట్‌ను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో చేస్తున్నాడు. వెంకటేష్ - త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందబోతున్న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఇప్పటికే ప్రారంభమైంది. సెప్టెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ చేస్తున్న తొలి సినిమా ఇదే కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.
ఇకపోతే త్రివిక్రమ్ సినిమా మాత్రమే కాకుండా, వెంకటేష్ ప్రస్తుతం ఇతర దర్శకులతో కూడా చర్చలు జరుపుతున్నారు. కొత్త కథలు వింటూ, తదుపరి ప్రాజెక్టుల కోసం పునరాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతోంది. గతంలో వెంకటేష్‌తో 'లక్ష్మి' అనే బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన వి.వి. వినాయక్, మళ్లీ వెంకీ కోసం ఓ మాస్ ఎంటర్‌టైనర్ స్క్రిప్ట్ రాయిస్తున్నట్లు- సమాచారం. త్వరలోనే ఆయన వెంకటేష్‌ను కలవాలని, కథ చెప్పాలని చూస్తున్నట్లు- ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. 2006లో వచ్చిన 'లక్ష్మి' చిత్రం వెంకటేష్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. అప్పట్లో వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందని వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. ఇప్పుడు 19 ఏళ్ల గ్యాప్ తర్వాత, మళ్లీ అదే కాంబినేషన్ తెరపైకి వస్తుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తిని కలిగిస్తున్నాయి. పైగా ఇది కూడా మాస్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జానర్‌లో ఉండనున్నట్టు- సమాచారం. 'ఇంటెలిజెంట్' వంటి సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచిన తర్వాత వినాయక్ కొంతకాలం గ్యాప్ తీసుకున్నారు. హిందీలో 'ఛత్రపతి' రీమేక్ చేసినా, అది కూడా మిశ్రమ స్పందనే పొందింది. దాంతో కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఇక ఇప్పుడు వెంకటేష్‌తో కాంబినేషన్ కుదిరితే, వినాయక్ తిరిగి హిట్ ట్రాక్‌లోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# మిరాయ్ సినిమా మరో వారం వాయిదా




హనుమాన్ సినిమాతో ఫ్యాన్ ఇండియా క్రేజ్ సంపాదించుకున్న తేజా, ఇప్పుడు మిరాయ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నిజానికి, ఈ సినిమా సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది, కానీ ఈ సినిమా ఒక వారం వాయిదా పడే అవకాశం ఉందని అంటున్నారు. ఇంకా అధికారిక సమాచారం రాలేదు, కానీ సెప్టెంబర్ 12వ తేదీన సినిమా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని 28వ తేదీన రిలీజ్ చేయబోతున్న ట్రైలర్‌తో పాటు- ప్రకటించనున్నారు. ఈ సినిమా పూర్తిగా కంప్యూటర్ గ్రాఫిక్స్ బేస్డ్ సినిమా. సినిమాలో సింహభాగం కంప్యూటర్ గ్రాఫిక్స్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఈ సినిమా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవుట్‌పుట్ సెప్టెంబర్ 1వ తేదీ నాటికి రెడీ అవుతుందని అంచనా వేసినప్పటికీ, ఒకవేళ వాటిలో ఏమైనా కరెక్షన్స్ చేయాల్సి వస్తే, అప్పటికప్పుడు చేసి 5వ తేదీ లోపు రిలీజ్ చేయడం కష్టం కాబట్టి, కాస్త సమయం తీసుకునేందుకు సెప్టెంబర్ 12వ తేదీన ఫిక్స్ చేసుకున్నట్లు సమాచారం.

# యధావిధిగా 5న విడుదలవుతున్న ఘాటి




క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క, విక్రమ్ ప్రభు కీలక పాత్రల్లో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ డ్రామా 'ఘాటీ-'. సెప్టెంబరు 5న ఈ మూవీ విడుదల కానుంది. ఇదే రోజున రావాల్సిన 'మిరాయ్' వాయిదా పడటం అనుష్క సినిమాకు కలిసొచ్చే అంశం. ఎక్కువ థియేటర్లు దొరికే అవకాశం ఉంది. అదే సమయంలో తమిళం నుంచి వస్తున్న శివకార్తికేయన్ 'మదరాశి' పైనా మంచి అంచనాలే ఉన్నాయి. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమాలకే కాదు, దసరా కానుకగా రాబోతున్న చిత్రాల పైనా సమ్మె ప్రభావం పడినట్లు- తెలుస్తోంది. పవన్‌కల్యాణ్ కథానాయకుడి సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీని సెప్టెంబరు 25న విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీ-వల ఈ సినిమా విడుదల తేదీ విషయంలో కాస్త గందరగోళం నెలకొంది. ఇంకో నాలుగైదు రోజుల షూటింగ్, అది కూడా ప్యాచ్ వర్క్ మిగిలిఉందని టాక్ వినిపించింది. ఈక్రమంలో సినిమా విడుదల వాయిదా పడే అవకాశం ఉందన్నారు. కానీ, 'సువ్వి.. సువ్వి' సాంగ్ ప్రకటిస్తూ విడుదల తేదీలో ఎలాంటి మార్పు లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇంకా నెల రోజులే సమయం ఉండటంతో వీలైనంత త్వరగా ప్రమోషన్స్ మొదలు పెట్టాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 'అఖండ2: తాండవం' కూడా సెప్టెంబరు 25నే విడుదల కావాల్సిఉంది. ఈ విషయాన్ని కూడా చిత్ర బృందం ప్రకటించింది. ఇటీవల చోటుచేసుకున్న పరిస్థితుల వల్ల విడుదల తేదీపై స్పష్టమైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దసరా సీజన్ తప్పితే, 'అఖండ' వచ్చిన డిసెంబరులోనే 'అఖండ2' కూడా వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బాలకృష్ణ డబ్బింగ్ కూడా పూర్తి చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని టాక్.



# పరమ్ సుందరి... విమర్శలకు జాన్వీ చెక్

సిద్దార్థ్ మల్హోత్రా-జాన్వీ కపూర్ జంటగా తుషార్ జలోటా దర్శకత్వంలో 'పరమ్ సుందరి' చిత్రం అన్ని పనులు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అవుతోంది. మరికొన్ని గంటల్లోనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ మలయాళి యవతి పాత్రలో మెప్పించబోతుంది. దీక్షా పట్టా సుందరై దామోదరం పిళ్లై పాత్రలో జాన్వీ కనిపించనుంది. అయితే జాన్వీ కపూర్ ఇలా మలయాళ యువతి పాత్రలో నటించడంపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఓ హిందీ నటి మాప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించడం ఏంటని మాలీవుడ్ నుంచి కొంత వ్యతిరేకత వ్యక్తమవుతుంది. శ్రీదేవి కుమార్తె కావడంతోనేనా: దీనిలో భాగంగా కొంతమంది మాలీవుడ్ నటీమణులు జాన్వీని విమర్శించారు. ఆ పాత్రలో నటించే అవకాశం తుషార్ తమకు ఇవ్వకుండా హిందీ యువతికి ఇవ్వడం ఏంటని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. జాన్వీకంటే గొప్పగా తాము నటించగలమని..ఆ పాత్ర తమతోనే సాద్యమవుతుందని ధీమా వ్యక్తం చేసారు. జాన్వీ లాంటి పెద్ద కుటుంబం నుంచి వచ్చిన నటీమణులు వల్ల తమ లాంటి వారికి అవకాశం రావడం లేదని ఆవేదన చెందారు. మొత్తంగా ఈ సినారే లో జాన్వీ ఎక్కువగా హైలైట్ అయింది. తాజాగా ఈ విమర్శలకు జాన్వీ తెలివిగా ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేసింది. పరమ్ సుందరి తాను కేవలం కేరళ యువతి పాత్రలో మాత్రమే కాకుండా తమిళ యువతిగాను కనిపిస్తానంది. తన మూలాలు కేరళలో లేవని...తనది కానీ, తన తల్లి శ్రీదేవి గాను మలయాళీలు కాదంది. కానీ అక్కడ సంస్కృతి, సంప్రదాయాలు తానుప్పుడూ గౌరవిస్తానని...అక్కడ వాతావరణం....క్రమశిక్షణ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. ఆ ప్రాంతానికి చెందిన అమ్మాయి పాత్రలో తాను నటించడం ఓ అదృష్టంగా పెర్కొంది. పరమ్ సుందరికి ఫ్రీ పబ్లిసిటీ: 'ఓనం' పండుగ ప్రత్యేకత గురించి చెప్పుకొచ్చింది. అవకాశం వస్తే అక్కడ పరిశ్రమలోనూ సినిమాలు చేస్తానంది. దీంతో జాన్వీపై వ్యక్తమవుతోన్న విమర్శలకు తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడే అవకాశం ఉంది. అయినా ఏ సినిమాలోనైనా హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలన్నది? ఆ సినిమా డైరెక్టర్ మీద ఆధార పడుతుంది. ఏ ప్రాంతం నటి పాత్రలోనైనా నటీమణులు నటించే స్వేచ్ఛ ఉంది. కానీ ఇక్కడ జాన్వీ శ్రీదేవి కుమార్తె కావడంతో? ఆమెనే టార్గెట్ గా విమర్శలు చేసినట్లు హైలైట్ అవుతుంది. ఏది ఏమైనా ఈ నెగివిటీ వల్ల పరమ్ సుందరి కి మంచి పబ్లిసిటీ దక్కింది.

# గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జయం రవి..

## 'దేవుడిని మోసం చేయలేరు' అంటూ భార్య పోస్ట్!



కోలీవుడ్ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తి మధ్య జరుగుతున్న విడాకుల వివాదం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఇటీవల జయం రవి తన స్నేహితురాలు, గాయని కెన్నీషాతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ విషయంపై ఆయన భార్య ఆర్తి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఆమె పెట్టిన పోస్ట్ ఇప్పుడు కోలీవుడ్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.విడాకుల కేసు కోర్టులో నడుస్తుండగానే జయం రవి, కెన్నీషా కలిసి బహిరంగంగా కనిపించడం ఇది మొదటిసారి కాదు. గతంలో పలు ఈవెంట్లు, వివాహ వేడుకలకు జంటగా హాజరయ్యారు. అయితే ఈసారి ఏకంగా తిరుమల పుణ్యక్షేత్రానికి వెళ్లడంతో వారిద్దరి ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ పరిణామంపై స్పందించిన ఆర్తి, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. "ఇతరులను మోసం చేయొచ్చు. నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు. కానీ దేవుడిని మాత్రం మోసం చేయలేవు" అంటూ ఆమె రాసుకొచ్చారు. భర్త తీరును ఉద్దేశించే ఆర్తి ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు భావిస్తున్నారు.గత కొద్ది కాలంగా జయం రవి, కెన్నీషా ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో భార్య ఆర్తితో ఆయనకు విభేదాలు తలెత్తాయి. ప్రస్తుతం వీరి విడాకుల కేసు విచారణలో ఉంది. తనకు భరణంగా రూ.50 లక్షలు ఇప్పించాలని ఆర్తి కోర్టును కోరారు. తన భర్తతో వివాదాలకు కెన్నీషానే కారణమని ఆమె గతంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వారిద్దరూ కలిసి పుణ్యక్షేత్రంలో కనిపించడం, దానిపై ఆర్తి ఇలా స్పందించడం గమనార్హం.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor :